# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

GREATER HYDERABAD ZONE

## విద్యార్థుల బస్ పాస్ ల జారీ (2021-22 విద్యాసంవత్సరాని) కి సంబంధించి

## విద్యా సంస్థ లకు పత్రికా ప్రకటన

గ్రేటర్ హైదరాబాద్ జోన్ 2021-22 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్టూడెంట్ బస్ పాస్ లను జారీ చేయటానికి ( covid-19 నిబంధనలను పాటిస్తూ)విస్తృతమైన ఏర్పాట్లు చేసింది.

ప్రతీ విద్యా సంవత్సరం లాగానే ఈ విద్యా సంవత్సరం లో కూడా (5వ తరగతి వరకు చదివే విద్యార్థులు మినహా) ఇతర విద్యార్థుల కిచ్చే అన్ని రకాల ( ఫ్రీ, రూట్, స్టూడెంట్ జనరల్, స్టూడెంట్ గ్రేటర్, స్టూడెంట్ స్పెషల్, స్టూడెంట్ ఎక్స్ క్లూజివ్ మరియు డిస్ట్రిక్ట్ రూట్ పాసులు) బస్ పాస్ లను పొందటానికి టిఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ https://online.tsrtcpass.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి.

విద్యార్థులకు బస్ పాస్ లను ధృవీకరించే ముందు ఆయా (పాత మరియు కొత్త) కళాశాలలు తాము అందించే అన్ని కోర్సు వివరాలను, అవసరమైన పత్రాలను టిఎస్ఆర్టీసీ బస్సు పాస్ కార్యాలయం, రెండవ అంతస్తు, రేతిఫైలు, సికిందరాబాదు లో అందజేసి, అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలను చెల్లించి నమోదు చేయించుకోవడం ద్వారా పాత కళాశాలలు పాస్ వర్డు ను మరియు కొత్త కళాశాలలు యూసర్ ఐడి, పాస్ వర్డు ను పొందగలరు.

5వ తరగతి వరకు చదివే విద్యార్థులు టిఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ నుండి దరఖాస్తు ఫారమును డౌన్ లోడ్ చేసుకొని లేదా దగ్గర లో ఉన్న బస్ పాస్ కేంద్రం నుండి దరఖాస్తు ఫారమును తీసుకొని పూరించి సంబంధిత విద్యాసంస్థ యొక్క హెడ్ మాస్టర్ గారి సంతకం మరియు సీల్ వేయించుకుని దగ్గరలోవున్న బస్ పాస్ కేంద్రం కు వెళ్లి ఉచిత బస్ పాస్ లను పొంద వచ్చును.

అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు క్రింద తెలియజేయబడిన విధంగా 2021-22 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో Dy.CAO, TSRTC, Secunderabad పేరు మీద హైదరాబాద్ లో చెల్లించబడే విధంగా (ముఖ్యముగా ఏ SBI బ్రాంచ్ నుండైనా) చెల్లించి, ఆ డిమాండ్ డ్రాఫ్ట్ ను Dy.CAO/SR's office, JBS,Secunderabad నందు అందజేసి రసీదు ను పొందగలరు.

Scanned with Car

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

## GREATER HYDERABAD ZONE

| ప్రైవేటు విద్యాసంస్థల రకాలు | బస్ పాస్ కోడ్ లేని విద్యా సంస్థలకు కొత్త కోడ్ కేటాయించుట కొరకు అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు | ఇప్పటికే కేటాయించిన బస్ పాస్ కోడ్ పునరుద్ధరణ కొరకు అడ్మినిస్ట్రేటివ్ చార్జీలు |
|---|---|---|
| ఇంజనీరింగ్/మెడికల్(U.G&P.G) | Rs.6000/- | Rs.5000/- |
| అన్ని రెగ్యులర్ (U.G & P.G) | Rs.5000/- | Rs.4000/- |
| అన్ని జూనియర్ కళాశాలలు/ డిప్లొమా / ఐటిఐ / వృత్తి విద్యా కళాశాలలు | Rs.4000/- | Rs.3000/- |
| అన్ని పాఠశాలలు (I to X Classes) | Rs.3000/- | Rs.2000/- |

సి.బి.యస్.ఈ, ఐ.సి.యస్.ఈ మరియు ఐ.ఎస్.సి సిలబస్ తో XI మరియు XII తరగతులు కలిగిన పాఠశాలలు కొత్త కోడ్ కేటాయించుట కొరకు రూ. 4,000 / - మరియు ఇప్పటికే కేటాయించిన బస్ పాస్ కోడ్ పునరుద్ధరణ కొరకు రూ. 3,000 / - అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు చెల్లించవలెను.

అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు చెల్లించిన ప్రైవేటు విద్యాసంస్థ లకు చెందిన విద్యార్థులకు మాత్రమే బస్ పాసులు ఇవ్వ బడరాయి.

ప్రభుత్వ మరియు ఎయిడెడ్ విద్యాసంస్థలు అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు చెల్లించకుండా మినహాయించబడ్డాయి.

ఆన్ లైన్ లో దరఖాస్తులు 10- జూన్-2021 నుండి స్వీకరింప బడరాయి. విద్యార్థులకు బస్ పాసులు 15-జూన్-2021 నుండి ఇవ్వబడరాయి.

అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు, టిఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ https://online.tsrtcpass.in లో "అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీల వివరాలు" లింక్ లోని ప్రొఫార్మా లో తెలియజేయబడిన విధంగా సంబంధిత పత్రాల ను అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు చెల్లించిన రసీదుతో పాటు టిఎస్ఆర్టీసీ బస్ పాస్ కార్యాలయం, రెండవ అంతస్తు, రేతిఫైల్, సికింద్రాబాద్ లో సమర్పించాలి.

Scanned with Car

ప్రైవేటు విద్యాసంస్థలు మాత్రమే కాకుండా ప్రభుత్వ మరియు ఎయిడెడ్ విద్యాసంస్థలు కూడా టిఎస్ఆర్టీసి అధికారిక వెబ్ సైట్ https://online.tsrtcpass.in లో అందుబాటులో ఉన్న ప్రొఫార్మా షీట్ లో తెలియజేయబడిన విధంగా సంబంధిత వివరాలను సమర్పించాలి.

విద్యా సంస్థ యూజర్ ఐడి, మరియు పాస్ వర్డ్ వివరాలను ఆర్టీసికి ఇవ్వబడిన సెల్ ఫోన్ నంబర్ కు సంక్షిప్త సందేశం ద్వారా ఆయా విద్యా సంస్థలకు తెలియజేయబడుతుంది.

5వ తరగతి పైన చదివే విద్యార్థులు ఆన్ లైన్ లో పూరించిన దరఖాస్తు ఫారములు సంబంధిత విద్యాసంస్థ పేరు మరియు విద్యాసంస్థ బస్ పాస్ కోడ్ వివరాలతో కూడిన విద్యాసంస్థ కు సంబంధించిన ఖాతాలో నమోదుకాబడతాయి. విద్యాసంస్థ యొక్క హెడ్ మాస్టర్/ ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్, ఆ విద్యార్థి యొక్క వివరాలను సరి చూసుకుని, వివరాలన్నీ సరైనవని నిర్ధారించుకొనిన తర్వాత మాత్రమే దరఖాస్తు ఫారమును ఆర్టీసికి ఆన్ లైన్ లో https://mis.tsrtcpass.in ద్వారా ఫార్వర్డ్ చేయాలి. ఆ తదుపరి మాత్రమే టిఎస్ఆర్టీసిచే సదరు విద్యార్థికి వారు ఎంచుకున్న బస్ పాస్ కేంద్రం లో పాస్ జారీ చేయబడుతుంది.

ఆన్ లైన్ ద్వారా విద్యార్థి బస్ పాస్ కోసం దరఖాస్తు చేసిన తరువాత విద్యాసంస్థ యజమాన్యము చే తన దరఖాస్తు ఫారము ఆర్టీసికి ఆన్ లైన్ లో ఫార్వర్డ్ చేయబడినదీ లేనిదీ విద్యాసంస్థ లోనే నిర్ధారించు కోవలెను. అతను / ఆమె కంప్యూటర్ ముద్రిత దరఖాస్తు ఫారము పై ప్రిన్సిపల్ గారి సంతకం మరియు ప్రిన్సిపల్ గారి సీల్ వేయించుకుని ,విద్యార్థి బస్ పాస్ పొందే నిర్దిష్ట తేదీన అతను / ఆమె ఎంచుకున్న బస్ పాస్ కేంద్రం కు వెళ్ళవలెను.

గమనిక: మరింత వివరణాత్మక సమాచారం మరియు ఇతర మార్గదర్శకాల కోసం టిఎస్ఆర్టీసి అధికారిక వెబ్ సైట్ https://online.tsrtcpass.in సందర్శించండి.

హైదరాబాద్,
తేదీ:07-జూన్-2021.

(వి. వెంకటేశ్వర్లు)
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,
గ్రేటర్ హైదరాబాద్ జోన్.

Scanned with Car